సక్రమమా? అక్రమమా?

విశాలాంధ్ర-సీతానగరం: సీతానగరం మండలంలో కొన్ని రోజులుగా కలప రవాణా యథేచ్ఛగా సాగుతోంది. ఈ కలప సీతానగరం నుండి పురుషోత్తపట్నం లంక భూముల్లో ఉన్న చెట్లను నరికి రవాణా చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ట్రాక్టర్లు మితిమీరిన వేగంతో రోడ్లపై ప్రయాణించడంతో ప్రజలు బయ భ్రాంతులకు గురి అవుతున్నారు. అసలు సొంత జిరయితీ భూముల్లో చెట్లను తొలగించి రవాణా చేస్తున్నామని మాకు ఎటువంటి అనుమతులు అవసరం లేదు అని మమ్ములని అపే వారు ఎవ్వరూ అని ప్రజలతో వాగ్వివాదంకు దిగుతున్న దళారులు. దీనిపై అధికారులు క్షుసంగా అనుమతులు పరిశీలించి పచ్చదనం ప్రగతికి మెట్లు అనే పదాన్ని ఆచరణలో అధికారులు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మోదీని ఇంటికి పంపేందుకే ప్రచార భేరి

వామపక్ష నేతలు తాటిపాక మధు, పవన్ పిలుపు

విశాలాంధ్ర-రాజమండ్రి: కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాపతంగా నిర్వహిస్తున్నట్లు సిపిఐ సిపిఎం జిల్లాకార్యదర్శిలు తాటిపాక మధు , బి పవన్ పిలుపునిచ్చారు. ప్రతిరోజు ఉదయము సాయంత్రము వేళల్లో పలు సెంటర్ లో నిర్వహిస్తున్నారు . మంగళవారం శ్యామల సెంటర్ నుండి ప్రారంభం అయ్యి కోటిపల్లి బస్సు స్టాండ్ వరకు సాగింది అక్కడ ప్రజలకు కరపత్రాలు పంచుతూ జంక్షన్ లో నాయకులూ మాట్లాడారుజి వామపక్ష నాయకులూ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగాలు ఇవ్వకపోగా జీఎస్టి వంటి అనాలోచిత నిర్ణయాల వలన అనేక కంపెనీలు మూతపడి కోట్లాదిమంది ఉద్యోగాలు కోల్పోయారు. అచ్చేదిన్ అంటూ నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి సామాన్యులు బతికే పరిస్థితి లేకుండా చేశాడు. పెరుగుతున్న నిరుద్యోగం,పేదరికం,ద్రవ్యోల్బణం తగ్గించకుండా మత రాజకీయాలు చేస్తూ యువతను పక్కదారి పట్టిస్తూ అధికారం అనుభవిస్తున్నాడు.తమ చెమట,నెత్తురుతో సంపదను సృష్టిస్తున్న కార్మికుల హక్కులను కాలరాస్తూన్నాడు.దోపిడీ వర్గాల ప్రయోజనాలను కాపాడటం కోసం నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ సంస్థలను,ఆస్తులను ఆదానికి అప్పజెప్పుతున్నాడు. ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేంద్ర దర్యాప్తు సంస్థల చేత దాడులు చేయిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారు. ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న అభ్యుదయ, ప్రజాస్వామ్య మేధావులపై అక్రమ కేసులు పెట్టి జైలులో నిర్బంధించి అణిచివేత కొనసాగిస్తున్నారు. దేశంలో ఉన్న అన్ని స్వతంత్ర సంస్థలను తన ఆధీనంలోకి తెచ్చుకొని ఆ మాత్రం మిగిలి ఉన్న న్యాయవ్యవస్థను కూడా శాషించటానికి ప్రయత్నాలు ముమ్మరం చేశారనీ ఆవేదన వ్యక్తం చేశాడు.దేశాన్ని,ప్రజాస్వామ్య వ్యవస్థలను ప్రమాదంలోకి నెడుతున్నా బిజెపి దాన్ని అనుకుల శక్తుల నుండి దేశాన్ని కాపాడుకోవడానికే ఈ కార్యక్రమం అని తెలిపారు.ప్రజలు భాగస్వాములై రాబోయే రోజుల్లో చేసే పోరాటంలో పాల్గొనలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శిలు వి కొండలరావు , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జట్ల లేబర్ యూనియన్అధ్యక్షులు కుండ్రపు రాంబాబు అధికారబడి సభ్యులు దేముడు బాబు వెంకటరావు , నల్ల రామారావు సీపీని రమణమ్మ , రామకృష్ణ నాగ వర్ధిని సిపిఎం నాయకులూ కె రామకృష్ణ , తాతారావు , రాంబాబు , పడాల రామకృష్ణ సావిత్రి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

250మందికి పరీక్షలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం సంగాయి గూడెంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ కరుటూరి ఉషారాణి ప్రారంభించారు విజయవాడ వైవీరావు కార్డి యాక్ సెంటర్ డాక్టర్లు రోగు లను పరీక్షించారు దాదాపు 250 మంది రోగులకు బీపీ షుగర్ గుండె జబ్బులను పరీక్షించారు. డాక్టర్ సాయి కృష్ణ డాక్టర్ కీర్తి రోగులను పరీక్షించారు వీరిలో కొంతమందిని గుండె ఆపరేషన్ నిమిత్తం విజయవాడ తీసుకుని వెళతామని డాక్టర్లు తెలిపారు సంగాయిగూడెం చిన్నాయగూడెం గ్రామాల నుండి రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ కార్యక్రమంల కరుటూరి శ్రీనివాస్ గాజుల నారాయ రావు కరుటూరి సుబ్బారావు జాన్ సీలి జయ నందబాబ తదితరులు పాల్గొన్నారు

మెడికల్స్ ఆఫీసర్స్ డివిజన్ సమావేశం

విశాలాంధ్ర-చాగల్లు: చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మంగళవారం జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె వెంకటేశ్వరరావు డీజీ గోల్స్(సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్) మీద సమీకృత అభివృద్ధి లక్ష్యాలు సాధించడంలో ప్రగతిపై కొవ్వూరు డివిజన్ వైద్యాధికారులు ఎంఎల్హెచ్పిలు, పిహెచ్చి సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం చాగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మెడికల్ ఆఫీసర్ డివిజన్ సమావేశం నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ జి వరలక్ష్మి, డి ఐ ఓ డాక్టర్ రాజకుమారి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి మౌనిక, డాక్టర్ బి సుధీర్ బాబు మరియు కొవ్వూరు పిపి యూనిట్ వైద్యాధికారి బి శ్రీనివాసరావు, డాక్టర్ ఈ తనూజ పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ప్రోగ్రాం ప్రకారం ప్రతిసచివాలయంలో నెలలో రెండుసార్లు క్యాంపు నిర్వహించి వైద్య ఆరోగ్య శాఖలో సాధించాల్సిన ఎస్డిజి లక్ష్యం పైన గర్భిణీ స్త్రీలలో రక్తహీనత నివారణ, 10 నుండి 19 సంవత్సరాల బాలికలలో రక్తహీనత నివారణ, ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో ఎదుగుదల లోపం, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందజేయాలని తెలియజేశారు.

పంచాయతీరాజ్ విభాగం సెక్రటరీగా పోతుల

విశాలాంధ్ర-బిక్కవోలు : బిక్కవోలు మండల వైసీపీ కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డిని (బుజ్జి) నూతనంగా వైసీపీ రాష్ట్ర పంచాయతీ రాజ్ విభాగం సెక్రటరీగా నియమించి ప్రకటించిన సందర్భంగా ఊలపల్లి బుజ్జి ఇంటిదగ్గర ఆరికరేవుల వైస్సార్సీపీ గ్రామ కన్వీనర్ తొండాపు గాంధీరెడ్డి అధ్వర్యంలో ఘనంగా పూలమాలతో సత్కారించి జ్ఞాపిక బహుకరించి, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ కొర్ల చక్రధరరావు, ఉప సర్పంచ్ శాఖ రాజు, సచివాలయ కన్వీనర్ కొర్ల శ్రీనివాసరావు, మండల వైస్సార్సీపీ కార్యదర్శి గొద్దు సూరిబాబు, మండల సేవాదల్ అధ్యక్షులు మహిపాల రామకృష్ణ, మండల రైతు విభాగం కార్యదర్శి మహిపాల సీతారాముడు, మండల బీసీ సంఘం కార్యదర్శి కుక్కల వెంకటరమణ, నీటి సంఘం డైరెక్టర్ కొర్ల నాగేశ్వరావు, వార్డ్ మెంబెర్స్ కడియం గోవిందు, కొర్ల వీరశేఖర్, కొర్ల రాము, మండల ప్రచార కార్యదర్శి కొర్ల దుర్గారావు మరియు నాయకులు కొర్ల గణపతి, ఆకుల సుబ్బారావు, గుత్తుల సత్తిబాబు, గొద్దు భాస్కర్, గొద్దు హరికృష్ణ, జొన్నాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-అంబాజీపేట: ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఆర్యవైశ్యుల రాజకీయ, సామాజిక, సాంఘిక సమస్యలను చర్చించేందుకు ఆర్యవైశ్యుల మార్గదర్శి శ్రీఘాకోళపు శివరామ సుబ్రహ్మణ్యం నాయకత్వంలో మే 7న రాజమండ్రిలో జరిగే ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళన సభ విజయవంతం చేయాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కంచర్ల బాబి పిలుపునిచ్చారు. అంబాజీపేట ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కాజ సురేష్ అధ్యక్షతన స్థానిక వాసవీ సత్రం నందు సోమవారం జరిగిన సమావేశంలో బాబి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమలాపురం జోన్ కన్వీనర్ శింగంశెట్టి నగేష్, పి గన్నవరం మండల సంఘ అధ్యక్షుడు పెంటపాటి శ్రీనివాసు, అంబాజీపేట సంఘ గౌరవ అధ్యక్షుడు వెదుళ్ళపల్లి కుమార్ (పెదబాబు), ముంగండ సంఘ అధ్యక్షుడు జల్లూరి నాగేశ్వర గుప్త, జిల్లా డైరెక్టర్లు బొద్దు గోపాలకృష్ణ, జల్లూరి సాయికృష్ణ, నాయకులు అప్పన దత్తుడు, గ్రంది సాయి, పెదమల్లు గుప్త, అప్పన మణికంఠ, గ్రంధి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్ తనిఖీ

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, రెవెన్యూ, ఎన్నికల, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికా శుక్లా మాట్లాడుతూ ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని కలెక్టరు వివరించారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో బీవీ రమణ, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి ఎస్. సురేంద్ర ఆనంద్, కాకినాడ పట్టణం తహసీల్దార్ సీతాపతి రావు, కాకినాడ పట్టణ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్.లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

దేశ సంపద అదానీ కంపెనీల పాలు: రుద్రరాజు

విశాలాంధ్ర-అమలాపురం: నరేంద్ర మోడీ నేతృత్వంలోనీ బిజేపి ప్రభుత్వం గౌతమ్ అదానీ ప్రవేటు కంపెనీలకి దేశ సంపదలను దోచి పెడుతున్నదని ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విమర్శించారు. అదానీ కంపెనీలు అనేరకాలుగా అక్రమాలకు పాల్పడ్డాయని ఆధారాలతో హైడెన్ బర్గ్ సంస్థ బయటపెట్టిందనీ, మోడీ, అదానీ సంభందాలపైన, అదానీ కంపెనీల అక్రమాల పైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ చేత విచారణ చేయించాలని కాంగ్రెస్ పార్టీతో పాటు ప్రతిపక్ష రాజకీయ పక్షాలన్నీ డిమాండ్ చేస్తోందని గిడుగు రుద్రరాజు చెప్పారు. డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కామన ప్రభా కరరావు అధ్యక్షతన మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయం ఎదుట జై భారత్ సత్యాగ్రహ దీక్ష జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, ఏపీ సీసీ కోఆర్డినేటర్ కమిటీ నాయకులు కేబిఆర్ నాయుడు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి, ఏఐసీసీ సభ్యులు చీకట్ల అబ్బాయి, యార్లగడ్డ రాజేంద్ర, పిసిసి అధికార ప్రతినిధి ముషిని రామకృష్ణ, పిసిసి సభ్యులు అయితా బత్తుల సుభాషిణి, ములపర్తి మోహన్ రావు, మాచవరపు సివన్నారయణ, గోపాల కృష్ణ రాజు, ఇసుకపట్ల సతీష్, దొనిపాటి విజయ లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు, జిల్లా నేతలు వడ్డి నాగేశ్వరరావు, లాయర్ బాబీ, గంటి ప్రవీణ్ కుమార్, కుడిపూడి శ్రీనివాస్రావు, గెడ్డం సురేష్ బాబు, సుగ్గా ప్రసాద్,దామిసెట్టి జయ, చిలక పాటి శ్రీధర్, తోపు సుబ్రమణ్యం, వెంకట రమణ పాల్గొన్నారు.

టేకులో వెంకన్న వార్షికోత్సవ కల్యాణం

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం టేకిలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వార్షికోత్సవం కళ్యాణ మహోత్సవం వేద పండితుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్దింటి వెంకటలక్ష్మి నరసింహాచార్యులు ప్రసన్నకుమార్ భార్గవ్ పర్యవేక్షణలో స్వామివారికి విశేష పూజలు చేసి తంతులు నిర్వహించారు. భక్తులు ఆదివారం సాయంత్రం స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. అనంతరం స్వామి వారిని ప్రధాన కోడల్లో ఊరేగించారు. సోమవారం ఉదయం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. సాయంకాలం స్వామివారిని భాజా భజంత్రీలతో, వేదమంత్రాలతో కన్వనదిని ఆనుకుని ఉన్న చెరువులో తెప్పోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల భక్తులు తరలివచ్చి తెప్పోత్సవంలో పాల్గొన్నారు.

అలయన్స్ క్లబ్స్ జిల్లా గవర్నర్‌గా అలై టీవీ వరలక్ష్మి

విశాలాంధ్ర-కాకినాడ: అంతర్జాతీయ అలయన్స్ క్లబ్స్ జిల్లా 106 గవర్నర్‌గా అలై టివి వరలక్ష్మి కేబినెట్ కమిటీ ప్రమాణ స్వీకారం అంతర్జాతీయ తక్షణ అధ్య క్షులు అలై విఎం రావు జరిపించారు. విఎం రావు మాట్లాడుతూ ఢిల్లీలో మన అంతర్జాతీయ ఆఫీస్ ఉందని, గ్రామాల్లో సైతం విస్తరించాలని కోరారు. డా చప్పిడి మాట్లాడుతూ స్నేహం, సౌభ్రాతృత్వం, సేవ ఆశయాలుగా ముందుకు సాగాలని సూచించారు. బొమ్మురు ఎస్వి రమణ రావు ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో 2 నూతన క్లబ్స్ అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి, సభ్యులు చేత అంతర్జాతీయ కమిటీ చైర్మన్ డా చప్పిడి వెంకటేశ్వరరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఆనందాలహరి అనే ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ సలహాదారు అలై కందుల బుచ్చిరామ్, డైరెక్టర్ రాజేశ్వరరావు, 105 గవర్నర్ విద్యాసాగర్, అలై టిఎస్ఎన్ రెడ్డి, అలై కొయ్యనకుమారి, అలై సరోజరావు, పూర్వ అంతర్జాతీయ అధ్యక్షులు కోడూరి రంగారావు, అంతర్జాతీయ జాయింట్ పిఆర్ఓ అలై మాటూరు శిరీష, ఉప గవర్నర్ వసుం శ్రీనివాస రావు, భీమా, గ్రంధి లలిత అరవిందం, దుర్గ మహాలక్ష్మి, డిసిఎస్ లీలా, సుభద్ర, దిలీప్ కుమార్ సదనాని, పిఆర్ఓ రాకేష్, డిసిటి సతీష్, ఆర్సి పద్మ, చెక్కా త్రినాథ్, గోపిరెడ్డి, ఉపేంద్ర అలై శారద, తక్షణ గవర్నర్ అలై ముని రెడ్డి అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

పరిశ్రమల అధికారులతో కలెక్టర్ సమావేశం

విశాలాంధ్ర-కాకినాడ: "వికాస" ఆధ్వర్యంలో జిల్లాలో డిగ్రీ చదువుతోన్న విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అందించి శిక్షణ ద్వారా వారిలో నైపుణ్యాభివృద్ధిని పెంపొం దించి ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడానికి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మంగళవారం కలెక్టరేట్లో పరిశ్రమల శాఖాధికారులతో సమావేశం నిర్వహించారు. సుమారు 10,418 మంది విద్యార్థులకు వివిధ సంస్థల్లో "ఆన్ దా జాబ్ ట్రైనింగ్ ద్వారా శిక్షణ ఇవ్వడానికి నిర్ణయించారు. డిఆర్డిఏ పిడి రమణి, ఇండస్ట్రీయల్ జనరల్ మేనేజర్ మురళి, అసిస్టెంట్ డైరెక్టర్ కృష్ణ, ఎపిఎస్సిహెచ్ఇ యూనివర్శిటీ నోడల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ ప్రొఫెసర్ జగన్మోహన్‌రెడ్డి, వికాస ప్రాజెక్ట్ డైరెక్టర్ కె లచ్చారావు, డిఎస్‌పిఒ హరిశేషు పాల్గొన్నారు.

రోడ్డు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్తిపాడు సీఐ కే కిషోర్ బాబు, ఎస్సై ఎం పవన్ కుమార్‌ల అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించి విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో వెంకటచలం, సర్పంచ్ బెందుకుర్తి సుశీల అబ్బాయ్, రాష్ట్ర సాహిత్య అకాడమీ డైరెక్టర్ మారిశెట్టి శివకుమార్ పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పథకాన్ని వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-గొల్లప్రోలు: గొల్లప్రోలు బిజెపి పట్టణ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు ఆధ్వర్యంలో మంగళవారం విలేకరులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేదవాళ్లను అనాథ పిల్లలను దృష్టిలో ఉంచుకొని అమలు చేసిన మిషన్ వాత్సల్య పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 30 తేదీ వరకు పొడిగించిన సందర్భంగా గడువు ఉన్న పరిధిలో అందరూ అర్హత ఉన్న వారంతా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాన్ని అందరూ వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-రాజోలు: సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. మంగళవారం రాజోలు మండలం వేగివారిపాలెంలో గ్రామ సర్పంచ్ పప్పొప్పుల వెంకటలక్ష్మి సత్యసాయి రామ్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించారు. తొలుత స్థానిక మహిళలు ఎమ్మెల్యేకి హారతులు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ మట్టా శైలజ, స్థానిక ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గం వైసీపీ ముఖ్య నాయకులు, సచివాలయ అధికారులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన గ్రంథాలయ కార్యదర్శి

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ ఆర్ మహేష్ ఐఏఎస్‌ని తూర్పుగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి వివిఎస్ఎస్వి ప్రసాద్ 18వ తేదీ మంగళవారం గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, నగర పాలక సంస్థ కమిషనర్‌ని కాకినాడ నగరపాలక సంస్థ జిల్లా గ్రంథాల సంస్థకు చెల్లించవలసిన గ్రంథాల యస్సు చెల్లించుటలో సహకారం అందించి గ్రంధాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించవలసిందిగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ వారు ఇచ్చిన లేఖను వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి జయకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులకు జీతభత్యములు చెల్లింపు కూడా గ్రంథాలయ సెస్ నుండి చేయవలసి ఉన్నదని కావున సెస్ చెల్లించుటలో సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసిన గ్రంథాలయ సెస్ చెల్లించి గ్రంథాలయాలు అభివృద్ధికి తన సహకారం అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి జయకృష్ణ, జిల్లా కేంద్ర గ్రంథాలయ డిప్యూటీ లైబ్రేరియన్ ఆర్ వెంకట రాము, గాంధీనగర్ శాఖ గ్రంథాలయ లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ ఎల్ వెంకటేశ్వరరావు, రికార్డ్ అసిస్టెంట్ డి రవికుమార్ పాల్గొన్నారు.

మెర్లపాలెంలో రెండోరోజు గడపగడపకూ

విశాలాంధ్ర-ఆత్రేయపురం: మండలం కేంద్రంలో మెర్లపాలెం గ్రామంలోని రెండువ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మంగళవారం నిర్వహించారు. గ్రామంలో ప్రతీ ఇంటికి వెళ్ళి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ప్రజల వద్ద నుండి ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న సత్యనారాయణరెడ్డిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10,000లు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

Notice
IN THE COURT OF THE HON'BLE PRL. DIST. JUDGE:: GUNTUR
M.V.O.P.No: 1334/2016
Between:
Kesanapalli Lazer - Petitioner
And
M.Naga Swamy & Others - Respondents
To,
R-1: M.Naga Swamy, S/o. Venkatesw ara Rao, R/o. Door No: 70-19-106, Godarigunta, B.C.Colony, Kakinada (Urban), East Godavari - 633003
(Driver of the BUS bearing No: AP 16 TH 1644)
పై నెంబరు **O.P**లోని పిటీషనర్ తనకు యాక్సిడెంట్‌లో తగిలిన గాయములకు నష్టపరిహారము కోరుచూ పిటీషన్ దాఖలు చేయగా సదరు **O.P.** లో 1వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు **ది:05-05-2023**కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున **ఉ.గం. 10-30 ని.లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో శ్రీకోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
వాయిదా తేది:05-05-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
Y.సాయి ఋషికేష్ రెడ్డి, పిటిషనరు తరపు అడ్వకేట్, గుంటూరు.

హోం మంత్రితో నూతన చైర్మన్ల భేటీ

విశాలాంధ్ర-కోవూరు: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పీఏసీలు) నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్లు రాష్ట్ర హెూం మంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డా. తానేటి వనితను మర్యాదపూరర్వకంగా కలిశారు. కాపవరం కోఆపరేటివ్ సొసైటీకి నూతనంగా నియమించిన చైర్మన్ సుంకర సత్యనారాయణ, తాడిపూడి కోఆపరేటివ్ సొసైటీకి నూతనంగా నియమించిన చైర్మన్ మండిగ వెంకట గిరిధర్ లు హెూం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆమెను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తగా ఎనికైన చైర్మన్లు, సభ్యులకు మంత్రి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతల ద్వారా రైతులకు, ప్రజలకు మరిన్ని సేవలందించాలని సూచించారు. ఈ భేటీలో తాడిపూడి సర్పంచ్ నామాల శ్రీనివాస్ (గోపాలం), కాపవరం సొసైటీ సెక్రటరీ చౌటిపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఈబీసీ నేస్తం పంపిణీ

విశాలాంధ్ర-అనపర్తి: రాష్ట్రంలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నటువంటి ఈబీసీ కమ్యూనిటీ వారందరినీ ఆర్థిక వృద్ధిల్లోకి తీసుకుని రావాలనే ముఖ్య ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ కళావేదిక ఆవరణలో మండలంలో 2774 మంది లబ్ధిదారులకు ఈబీసీ నేస్తం పథకంలో మంజూరైన రూ.4.16కోట్లు ఎమ్మెల్యే సత్తి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జెడ్ పి టి సి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎంపీపీ అంసూరి సూర్యనారాయణ,ఎఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, సర్పంచ్ వారా కుమారి, పార్టీ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు సత్తి శ్రీనివాస రెడ్డి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంపై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-శంఖవరం: విద్యార్థినిలు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆర్జేడి నాగమణి సూచించారు. శంఖవరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. వేసవికి ఇండ్లకు వెళ్ళినప్పుడు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్దలు ఇచ్చే సూచనలను తప్పనిసరిగా పాటించాలని, క్రమశిక్షణతో మెలగాలని వివరించారు. మధ్యాహ్నం భోజనం తనిఖీ చేశారు. ప్రభుత్వం ద్వారా వచ్చిన ట్యాబులు ఉపయోగాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల విద్యాశాఖాధికారి సూరిశెట్టి వెంకటరమణ, కేజీబీవీ ఎస్ఓ బాలా మణికుమారి, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టులో జిల్లా ప్రథమం

విశాలాంధ్ర-సీతానగరం: సుచిర్‌ఇండియా నేషనల్ ఫౌండేషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సర్ సివి రామన్ యంగ్ జీనియస్ టాలెంట్ టెస్ట్‌లో కాటవరం గ్రామంలో గల శ్రీమహతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కొల్లి నాగాసూర్య హర్ష తండ్రి కొల్లి నాగేశ్వరరావు (ఉపాధ్యాయుడు) తూర్పుగోదావరి జిల్లాలో ప్రథమ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతి ఆడిటోరియంలో" ప్రముఖ సినీనటులు అడవి శేషు, ఫౌండేషన్ చైర్మన్ శ్రకిరణ్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ ఘనత సాధించిన నాగసూర్యకు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, మండల నాయకులు అభినందనలు తెలియజేశారు.

వేగంగా టిడ్కో రిజిస్ట్రేషన్ల

విశాలాంధ్ర-కాకినాడ: టిడ్కో ఇండ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల ఆదేశించారు. మంగళవారం ఆయన అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావుతో కలిసి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. మొదటి విడత 1152 టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ముందుగా వీరందరికీ రిజిస్ట్రేషన్లు పూర్తిచేసి, ఆ తర్వాత బ్యాంకు మార్టిగేజ్ ప్రక్రియ కూడా చేపట్టాల్సి ఉంటుందన్నారు. కాకినాడ, సర్పవరం రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు జరుగుతాయన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమంగా ఉన్న టిడ్కో ఇళ్ల విషయంలో సంబంధిత అన్ని విభాగాలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిషనర్ కోరారు. టిపిఆర్ఓ మానే కృష్ణమోహన్, సిటీ మిషన్ మేనేజర్ వెంకటరాజు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

మంచినీటి ప్రాజెక్టు పథకాల క్లీనింగ్

విశాలాంధ్ర-కరప: కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఆదేశాల మేరకు కరప మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల మంచినీటి ప్రాజెక్టు పథకాలను శుభ్రం చేసే స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు పంచాయతీ విస్తరణ శ్రీనివాసరావు తెలిపారు. పిడబ్ల్యుయస్, సిపిడబ్ల్యూయస్, మంచినీటి పథకాలను శుభ్రం చేసే ప్రక్రియను ఉద్యమ స్థాయిలో ముమ్మరం చేసి మంగళవారం పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్ విక్టర్ చెప్పారని, శుభ్రం చేసిన వాటర్ ట్యాంక్ ఫోటోలను అప్లోడ్ చేయాలని శ్రీనివాసరావు తెలిపారు. కరప ఉన్న అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో గల వాటర్ ట్యాంకుల్ని శుభ్రం చేసినట్టు శ్రీనివాసరావు వివరించారు.

స్పాట్ వాల్యుయేషన్ కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర-వీరవాసరం: వీరవాసరం మండలం వీరవాసరంలోని జడ్.పి. హెచ్.ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి స్పాట్ వేల్యూషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ స్పాట్ వాల్యూషన్లో పాల్గొనే ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టరు ఆదేశించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు సూచించారు. జిల్లా కలెక్టరు వెంట డి ఇ ఓ ఆర్. వెంకటరమణ, ఎంఈఓ, హెచ్ఎం పాల్గొన్నారు.

ప్రభుత్వ లక్ష్యాలను బాధ్యతతో నిర్వహించాలి

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ లక్ష్యాలను అర్థం చేసుకుని బరువుతో కాక బాధ్యతతో నెరవేర్చేందుకు పనిచేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ అధికారులను ఆదేశించారు. నవరత్నాల కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అమలు జరుగుతున్న జగనన్న ఇళ్ళు కార్యక్రమ ప్రగతిపై కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ప్రభుత్వ కార్యదర్శి అజయ్ జైన్, మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి షా, జిల్లా కలెక్టర్లతో కలిసి అధికారులతో సమీక్షించారు. జగనన్న ఇళ్ల నిర్మాణం ప్రగతికి చేపడుతున్న చర్యలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను జిల్లాలోని పలువురు శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ స్వంత ఇల్లు అనేది ప్రతీ పేదవాడికి ఒక కల అని, అటువంటి కలను సాకారం చేసేందుకు ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అయినా వెనుకాడమని తెలిపారు. జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు నూరుశాతం ప్రారంభమయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న 5 లక్షల జగనన్న ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమానికి నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు శ్రద్ధ తీసుకోవాలన్నారు.రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని 2024 సంవత్సరంలోగా పూర్తి చేసేందుకు లక్ష్యంగా నిర్ణయించామని, ప్రస్తుతం 3. 50 లక్షల జగనన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలలో మరింత ప్రగతిని సాదించేందుకు గ్రామ, వార్డ్ సచివాలయాలలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ల సేవలు వినియోగిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో 1లక్షా 7 వేల మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశామని, వారిలో మొదటి దశలో 87 వేల మందికి ఇల్లు మంజూరు చేశామన్నారు. ప్రైవేట్ లేఔట్ల కంటే మెరుగ్గా మౌలిక సదుపాయాలను జగనన్న లేఔట్లలో కల్పించామన్నారు. ప్రతీ మండలంలోనూ లక్ష్యాలను మూడు భాగాలు చేసి, తహసీల్దార్, ఎంపిడిఓ, గృహనిర్మాణ శాఖ ఏఈ లకు లక్ష్యాలను నిర్దేశించి ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. ఇప్పటికే 80 వేల నిర్మాణ పనులు పూర్తి ప్రారంభమయ్యాయని, వాటిలో 23 వేల 342 ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. ఇళ్లను జూన్ నెలాఖరులోగా పూర్తి చేసేందుకు 100 రోజుల యాక్షన్ ప్లాన్ ను అమలు చేస్తున్నామన్నారు. జగనన్న లేఔట్లలో మౌలిక సదుపాయాలకు సంబంధించి 194 పనులు 51 కోట్ల రూపాయలతో పూర్తి చేశామన్నారు. సమావేశంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి షా శాసనసభ్యులు ఆళ్ళ కాళీ కృష్ణ శ్రీనివాస్ (నాని), జిల్లా ఏ .వి. ఎన్ . ఎస్. మూర్తి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ అధికారి వేణుగోపాల్, ఆర్డీఓ లు కె. పెంచల్ కిశోర్, ఝాన్సీరాణి, వివిధ శాఖల అధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

వేబ్రిడ్జ్ నిర్మాణం విరమించుకోవాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: శ్మశాన వాటికలో సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించే వే బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం జనసేన అధ్యక్షుడు చిక్కాల శ్రీనివాసు ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన తెలియజేశారు. ఎంపీటీసీ ఉప్పు నరసింహమూర్తి, ఉప సర్పంచ్ గోపిశెట్టి వెంకటరాయుడు ఈ నిరసన కార్యక్రమానికి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా చిక్కాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే తమ గ్రామంలో వారే ప్రాంతాల నుంచి వచ్చిన లారీలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇరుకు రోడ్డు అందులోనూ స్మశాన వాటికలో వే బ్రిడ్జి నిర్మించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సొసైటీ అధికారులు వెంటనే స్పందించి వే బ్రిడ్జి నిర్మాణం పనులు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ గోపిశెట్టి వెంకటరాయుడు మాట్లాడుతూ పంచాయతీ తీర్మానం లేకుండానే వే బ్రిడ్జి నిర్మాణం పంచాయతీకి సంబంధించిన స్థలంలో నిర్మాణం ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అడపా నరేష్, కూడవల్లి వెంకట శ్రీనివాస్ , గోపిశెట్టి రమేష్, బాదం రాము, కామిశెట్టి శివ, కూడవల్లి ప్రసాద్, కొండపల్లి జయ, తిరుమల వెంకటకృష్ణ, ఉప్పు మణికంఠ, బాదం శ్రీను, బాలం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో విద్యుత్ సౌకర్యం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు అర్బన్ లేఅవుట్ పరిధిలోని పోణంగి జగనన్న ప్రధాన అర్బన్ లేఅవుట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ టాన్స్ ఫార్మర్ ను మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) తో కలిసి రాష్ట్ర గృహనిర్మాణ శాఖామంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. మంగళవారం పోణంగి జగనన్న ప్రధాన అర్బన్ లేఅవుట్ లో ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని రాష్ట్ర మంత్రి జోగి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల కాలనీల్లో రూ. 10 కోట్ల వ్యయంతోపూర్తిచేసిన విద్యుత్ సౌకర్యం పనులను ఆయన ప్రారంభించారు. లేఅవుట్ ను సందర్శించిన రాష్ట్ర మంత్రి జోగి రమేష్, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని), నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఇళ్ల కాలనీల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ అజేయ్ జైన్, జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, యండి లక్ష్మీషా, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, విఆర్ ఎలీజా, నగర మేయర్ షేక్ నూర్జాహన్ పెదబాబు, పలువురు కార్పొరేటర్లు, , పలువురు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, హౌసింగ్ పిడి పి. వేణుగోపాల్, ఎపిఇపిడిసిఎల్ ఎస్ ఇ సాల్మన్ రాజు, తహశీల్దారు బి. సోమశేఖర్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రస్తుతం నెలకొన్న అధిక ఉష్ణోగ్రతలు , వడగాల్పులు నుండి ప్రజల దాహార్తిని తీర్చేందుకు నగర కార్పొరేషన్ పరిధిలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏలూరు కార్పొరేషన్ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. మంగళవారం ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జన సాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల కూడల వద్ద చలివేంద్రాలను ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎండ వేడిని బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను అందరూ పాటించాలన్నారు. నగరంలో విరివిగా చలివేంద్రాలు ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారస్తులు అసోసియేషన్ ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నూకపెయి సుధీర్ బాబు, కోఆప్షన్ సభ్యులు ఎస్, ఎం. ఎం.ఆర్ పెదబాబు, మున్సిపల్ కార్పొరేషన్ డి.ఈ కొండలరావు, హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-కైకలూరు: దేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడుకోవాలని అఖిల భారతీయ సహ ధర్మ జాగరణ ప్రముఖ్ శ్యామ్ కుమార్ అన్నారు.స్థానిక శ్రీ సీతా రామ కళ్యాణ మంటపం లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠిత వ్యక్తుల సోమవారం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సమగ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు అదేవిధంగా దేశభక్తిని అలవర్చుకుని తర్వాత తరానికి దేశ ఔన్నత్యాన్ని తెలియజేయాలన్నారు సంఘటితంగా ఉంటే అభివృద్ధి సాధించవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో కండ కార్యావాహ కట్టా శ్రీనివాసరావు మేడిశెట్టి పాములు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు ప్రభుత్వం అన్యాయం చేస్తోంది

విశాలాంధ్ర-వేలేరుపాడు: ఆదివాసీలకు అండగా ఉండవ లసిన ప్రభుత్వమే వారికి అన్యా యం చేస్తుందని ఏ.ఎస్.పి మండల అధ్యక్షులు సోడే సీతా రామయ్య అన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యాల యంలో మంగళవారం ఉకే ముత్యాలరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆ సంఘ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు గిరిజన ప్రాంతంలో అనేక విధాలుగా అన్యాయం జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరైన చర్య కాదని వాపోయారు. ప్రభుత్వం గిరిజన చట్టాలను సక్రమంగా అమలు చేయకపోవడం వలన ఈ ప్రాంతంలో అక్రమ కట్టడాలు యదేచ్ఛగా సాగుతున్నా యన్నారు. దళారి వ్యవస్థ అనుమతులు లేని వ్యాపారాలతో పేద కుటుంబాలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లేకుంటే పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆదివాసీ నాయకులు గౌరీశంకర్, సోందే రమేష్ , గాలి రమేష్ , పోట్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మిడి సొసైటీ వద్ద రైతుల ఆందోళన

విశాలాంధ్ర-ఉంగుటూరు: తీసుకున్న రుణాలు తిరిగి సక్రంగా చెల్లించిన చెల్లించలేదంటూ నోటీసులు రావడంతో ఉంగుటూరు మండలం బొమ్మిడి విశాల సహకార పరపతి సంఘం వద్ద మంగళవారం రైతులు ఆందోళన చేశారు.గత 10 సంవత్సరాలనుండి చుట్టు ప్రక్కల ఉన్న గ్రామానికి చెందిన రైతులు పలు రుణాలు సొసైటీ బ్యాంకు నుండి తీసుకున్న రుణాలు చెల్లిస్తున్నారు. ఇటీవల సొసైటీ నుంచి రైతులకు తీసుకున్న రుణాలు చెల్లించ లేదంటూ నోటీసులు అందాయి. దీంతో రైతులు సొసైటీ కార్యదర్శిని సంప్రదించగా తీసుకున్నదానికంటే ఎక్కువ మొత్తంలో రుణాలు బాకీ ఉందని చెప్పడంతో రైతులు ఖంగుతిన్నారు. రుణాలు తీసుకున్న రైతులు బ్యాంకును ముట్టడించి సిబ్బందిని నిలదీయగా రైతులు చెల్లించిన నగదుకు లేనిపోనీ విధముగా లెక్కలు చూపించి మోసము చేస్తున్నారని రైతులు అంటున్నారు. అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వైసీపీ నాయకుడు, రైతులు మద్దాల త్రిమూర్తులు, పలు రైతులు కోరుతున్నారు. అయితే ఈ సొసైటీలో ఎంత సొమ్ము గోల్ మాల్ తెలియ రాలేదు. సొసైటీలో జరిగిన అవకతకులపై విచారణ జరపాలని రైతు, వైసీపీ నాయకుడు మద్దాల త్రిమూర్తులు డిమాండ్ చేశారు. గత ఏడాదికితం ఉంగుటూరు మండలం బాదంపూడి సొసైటీలో ఇదేవిధంగా జరగటం పాఠకులకు విదితమే.

రైతాంగాన్ని ఆదుకోండి

విశాలాంధ్ర-వేలేరుపాడు: ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని వ్యవసాయం సాగు చేస్తున్న రైతాంగాన్ని పూర్తిస్థాయిలో ఆదుకోవాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గోకినపల్లి వెంకటేశ్వరరావు, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముద్దా బిక్షం, ఎస్కే గౌస్ లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జంగారెడ్డిగూడెం డివిజన్ జనరల్ కౌన్సిల్ ను మంగళవారం మండలంలోని అల్లూరి నగర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ అమలు చేయాలని, ఉపాధి హామీ పని వేతనాలు పెంచాలని సూచించారు. వ్యవసాయ రంగానికి పూర్తి అండగా ఉండి భవిష్యత్ తరాలకు మంచి ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వలన నష్టపోతున్న రైతులను వెంటనే ఆదుకోవాలని అన్నారు. నూతన కమిటీ ఎన్నిక :- రైతు సంఘం జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా ఊకే బుచ్చయ్య, బాసిన సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జంగారెడ్డిగూడెం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులుగా కట్టం వీరస్వామి, సిరికొండ రామారావులతో పాటు ఒక్కో సంఘానికి 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు గడ్డల ముత్యాలరావు, పూరెం లక్ష్మయ్య, కట్ట ముత్యాలరావు, సర్పంచ్ కట్టం రాంబాబు, సోడే విజయ, ఎంపీటీసీ తరం తమ్మయ్య, కట్టం రతమ్మ, మండల కార్యదర్శి సోయం చంద్రావు. పి ఓ డబ్ల్యు డివిజన్ నాయకురాలు షేక్ మున్ని శ్రీలత, ఇందూరు శ్రీనివాసరావు, సూరయ్య, లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

నాడు నేడు పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-భీమవరం: నాడు - నేడు క్రింద వివిధ పాఠశాలలు, కళాశాలలో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధింత అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరు కార్యాలయం నుండి మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరు మాట్లాడుతూ రెండవ దశలో విడుదల చేసిన నిధుల నుండి మరుగుదొడ్లు నిర్మాణం, మేజర్, మైనర్ రిపేర్లు పనులు పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. నాడు - నేడు పనులలో ఎక్కడైనా క్వాలి టీలో గాని, ఎక్స్పెండిచర్లో గాని తేడాలను గమనించినట్లయితే ఎవరిని వదిలేది లేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని కలెక్టరు హెచ్చరించారు. ఈ వారంలో తనిఖీలు కి వెళ్ళని ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సెక్రటరీలకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ వీడియో కాన్ఫెన్సులో డీ ఈ ఓ ఆర్. వెంకటరమణ , సమగ్ర శిక్ష అడిషనల్ కోఆర్డినేటర్ పి. శ్యామ్ సుందర్ , వివిధ శాఖల డీ ఈ లు, ఏ ఈ లు, ఎంఈఓ లు , హెచ్ ఎం లు , ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ సెక్ర టరీలు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: రాష్ట్ర ప్రజలకు పౌష్టికాహారాన్ని అందించి తద్వారా మెరుగైన సమాజం నిర్మించే దిశగా ముఖ్యమంత్రి జగన్ ఆలోచన చేస్తున్నారని ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మాలా దేవి అన్నారు. మంగళవారం అమరావతి లోని ఫుడ్ కమిషన్ కార్యాలయంలో అభిమానులు ఉద్యోగుల మధ్య గంజి మాలాదేవి ఫుడ్ కమిషన్ సభ్యులుగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవినీతికి తావులేంకుండా సక్రమంగా పేదలకు బడగు బలహీన వర్గాల ఆహారాన్ని అందించే విధంగా కృషి చేస్తానని ఫుడ్ కమిషన్ సభ్యులు గంజి మాలాదేవి అన్నారు. రాష్ట్రంలో ఫుడ్ కమిషన్ లో నాలుగు విభాగాలు గా ఉన్నాయని ఆ నాలుగు విభాగాలలో అవినీతికి తావు లేకుండా కర్తవ్యాన్ని నిర్వహిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు పౌష్టికాహారం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యం ప్రభుత్వం నుంచి వచ్చే సరుకులు అందరికీ సరఫరా అయ్యేలా ముఖ్యమంత్రి జగన్ లక్ష్యానికి అనుగుణంగా ఆయన నాపై ఎంత నమ్మకంతో ఈ గురుతరమైన బాధ్యతను నాకు అప్పగించారన్నారు.అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ కార్యక్రమాలు అందాల చూస్తానని అన్నారు. పౌష్టికాహారం, బాలామృతం గర్భిణీ స్త్రీలకు బిడ్డలు ఎదుగుదలకై సమతుల్యమైన ఆహారం సరఫరా చేస్తామన్నారు. హాస్టల్ లో తన తనిఖీ చేస్తూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సరైన మోతాదులతో అందుతుందో లేదో తనిఖీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ఆహారం దళారులకు అందకుండా విద్యార్థులకు సక్రమంగా అందాల అనే చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యమంత్రి లక్ష్యాలకు అనుగుణంగా ఫుడ్ కమిషన్ చైర్మన్ ఆధ్వర్యంలో కలసి నిర్మాణాత్మకంగా పని చేస్తామన్నారు. ఈ పదవి రావటానికి కారణమైన ముఖ్యమంత్రి జగన్ కి, చైర్మన్ విజయ ప్రతాప్ కి, ఏ ఎస్ ఓ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సర్వేపల్లి వర్ధంతి

విశాలాంధ్ర-ఆత్రేయపురం: డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో డా సర్వేపల్లి రాధాకృష్ణ 48వ వర్ధంతి సందర్భంగా విద్యా బాల మందిర్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ అనురాధ ఆయన చిత్రపటానికి పూలదండ వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆవిడ మాట్లాడుతూ మొదట ఉపాధ్యాయునిగా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. తదుపరి భారత దేశ మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా సేవలు అందించారు. గొప్ప తత్వశాస్త్ర వేత్తగా పేరు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నూకపెయ్యి శివరత్నం, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎన్టిఎస్ఓ ఫలితాలలో శ్రీచైతన్య విజయభేరి

విశాలాంధ్ర-ఏలూరు: దేశవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఐ ఎన్ టి ఎస్ ఓ ఒలింపియాడ్ పరీక్షలలో మిక్కిలి ప్రతిభ కనపరిచిన 71 మంది విద్యార్థినీ విద్యార్థులను మంగళవారం స్థానిక శాంతినగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ప్రత్యేక అభినందన సభ ఏర్పాటు చేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏలూరు మండల విద్యాశాఖ అధికారి ఎస్. నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థి అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమైనదని, వారి మనోభావాలు మారితే విద్యార్థుల అభివృద్ధి ప్రగతి పథంలో ఉంటుందన్నారు. విశిష్ట అతిథి శ్రీ చైతన్య విద్యాసంస్థల రీజనల్ ఇంచార్జ్ సుంకర పార్థసారథి మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన టెక్నో కరిక్యులం వల్ల తమ విద్యార్థులు అన్ని పోటీ పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రత్యేక అతిథి సిహెచ్ ఉదయభాస్కర్ శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏలూరు జోన్ ప్రిన్సిపాల్స్ , ఎకడమిక్ డీన్లు, సి బ్యాచ్ ఇన్చార్జెస్, ప్రైమరీ ఇన్చార్జెస్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గన్నమనేని జీవీ పుట్టినరోజు

విశాలాంధ్ర-దేవరపల్లి: విశాఖ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్, గోపాలపురం నియోజకవర్గం వైసీపీ నియోజకవర్గ పరిశీలకులు, గోపాలపురం ఏఎంసీ చైర్మన్ గన్న మనీ జనార్దన్ రావు కుమారుడు గన్నమని వెంకటేశ్వరావు జీవీ జన్మదిన వేడుకలు ఆయన స్వగృహం పల్లంట్ల గ్రామంలో మంగళవారం వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

నాణ్యమైన పొగాకు పండించండి

విశాలాంధ్ర-గోపాలపురం: వర్జినియ పొగాకు సాగు చేసే రైతులు నాణ్యమైన పొగాకును దిగుబడి చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఐటిసి జనరల్ మేనేజర్ కళ్యాణ్ రామిరెడ్డి రైతులను కోరారు. మంగళవారం మండలములోని పెద్దాపురం గ్రామంలో బ్రెజిల్ టెక్నాలజీ తో ఐటీసీ ఆర్థిక సహకారంతో రైతు చల్లమాని శ్రీనివాసరావు పొలంలో నిర్మించిన కరెంటు ఆధారిత క్యూరింగ్ బ్యారన్ ను ఐటీసీ ప్రతినిధులు ప్రారంభించారు. మాజీ టొబాకో బోర్డు ఉపాధ్యక్షులు గద్దె శేషగిరిరావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, గోపాలపురం పొగాకు వేలంకేంద్రం రైతు సంఘం అధ్యక్షులు పిన్నమనేని మధు, గోపాలపురం సొసైటీ అధ్యక్షులు కోసం రామ్మోహన్ రెడ్డి, కొడవటి వెంకటేశ్వరరావు, కొర్లపాటి అన్నవరం దుగ్గిరాల రాంబాబు, రైతులు పాల్గొన్నారు.

లోకేష్ పై ఆరోపణలు నిరూపించే దమ్ముందా?

విశాలాంధ్ర-అమలాపురం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దళితులపై ఎలాంటి వాఖ్యలు చేయలేదని, అలా చేసినట్టు నిరూపించే దమ్ముందా అని 24 గంటలలో నిరూపించాలని లేని పక్షంలో రాజీనామాలు చేసి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్‌లకు అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ జియం హరీష్ బాలయోగి సవాల్ విసిరారు. వీరి వైఖరిని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, అయినవిల్లి మండలం ముక్తేశ్వరం సెంటర్‌లో హరీష్ బాలయోగి ధర్నా నిర్వహించారు. నామన రాంబాబు, మోకా ఆనంద సాగర్, చిట్టూరి శ్రీను, నేదునూరి వీర్రాజు, కుడుపూడి బుజ్జి, మందపాటి కిరణ్, సక్కా సునిల్, పెంద్ర రమేష్, నాగాబత్తుల సుబ్బారావు, అనూరాజేశ్వరి, సంసాని పెద్దిరాజు పాల్గొన్నారు.

వృద్ధులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-కరప: కరప మండలం కరప గ్రామం నందు చిరంజీవి కల్యాణ మండపంలో 60 సం.లు నిండిన వృద్ధులకు కరపమెడికల్ ఆఫీసర్ డా శ్రీనివాస నాయక్ ఆధ్వర్యంలో జగనన్న కంటివెలుగు క్యాంపు జరిగినది. ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ సాదె ఆశాజ్యోతి లోహిదాస ఆధ్వర్యంలో వృద్ధులకు డా సురేఖ నాగలక్ష్మి కంటి పరీక్షలు నిర్వహించారు. 45 మంది కంటి పరీక్షలకు హాజరైనారు. అందులో 36 మందికి కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. వారందరికీ కళ్ళజోళ్ళు ఆశావర్కరు ఇంటికి తెచ్చి ఇస్తారని చెప్పారు. సిహెచ్ఓ, కుమారి పిహెచ్ఎన్ బాలామణి, హెచ్వి సత్యనారాయమ్మ, ఎమ్ఎల్ హెచ్పి రెహనాబేగమ్, ఆశావర్కర్లు, రెడ్డి వెంకటలక్ష్మి, వైవి అనంతలక్ష్మి, ఆచంట వెంకటలక్ష్మి, గుబ్బల శ్రీదేవి, జి ఉమ, జి రత్నకుమారి, కుంచె సత్య, కుంచె కమల పాల్గొన్నారు.

ఎన్ఎస్ఆర్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు/తొండంగి: కాకినాడ జిల్లా తొండంగి మండలం ఒంటిమామిడి ఆహా రెస్టారెంట్ వద్ద శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ నూతన ప్రారంభోత్సవం మరియు శ్రీ స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నేమాల శ్రీనివాసరావు(ఎన్ఎస్ఆర్) పుట్టినరోజు సందర్భంగా మెగా రక్తదాన శిబిరం కార్యక్రమం నిర్వహించారు. శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం 56 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సప్తగిరి హెచరీ అధినేత సత్తి పెదబాబు హాజరయ్యారు. అంబుజాలపు నూకరాజు, పోలవరపు రాజేష్, యాదల శ్రీను, పిర్ల శేషగిరి, అల్లు ప్రేమానందం, కుక్క శ్రీనివాస్, నేమాల గంగాధర్, యువసేన బ్లడ్ బ్యాంక్ సతీష్, గోంప శివకుమార్, నైదాన రఘు, బర్ల లోవరాజు తదితరులు భారీ ఎత్తున ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-సామర్లకోట: కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా రెండవసారి అత్యంత మెజారిటీతో గెలుపొందిన ప్రముఖ న్యాయవాది కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి దంపతులను సామర్లకోట శ్రీ భీమేశ్వర జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు మాట్లాడుతూ పూర్వ జర్నలిస్ట్ అయిన ప్రస్తుత ప్రముఖ న్యాయవాది వీరభద్ర రావు సమాజ సేవలో అనేక విధాలుగా ప్రజలకు తోడ్పాటునిస్తూ కొనసాగిస్తున్న సేవానిరతని కొనియాడారు. సామర్లకోటకు చెందిన కొర్లమండ ఎంఎస్సి డిగ్రీ విద్యాభ్యాసం కలిగి 1991లో న్యాయవాద వృత్తిలో చేరారు 31 సంవత్సరాల అనుభవంలో 2021 22 సంవత్సరంలో కాకినాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అలాగే కాకినాడ జిల్లా సినీ ఆర్కెస్ట్రా అసోసియేషన్ గౌరవ న్యాయ సలహాదారులుగాను సామర్లకోట, పెద్దాపురం ఆర్కెస్ట్రా అసోసియేషన్ న్యాయ సలహాదారులుగాను, సకల కళా సమాఖ్య న్యాయ సలహాదారులుగాను ఈయన కొనసాగుతూ అనేక సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా న్యాయవాది బార్ సోసియేషన్ ఉపాధ్యక్షులు కొర్లమండ వీరభద్రరావు, శ్రీవాణి దంపతులను పాత్రికేయ నాయకులు పూలమాలలతో ఘనంగా సన్మానించి గౌరవించారు. అలాగే కేకు కోసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు ఉప్పలపాటి చంద్రయ్య దాసు, తమ్మాడి వీరభద్ర వర్మ, పచ్చాకుల లోవరాజు, అడపా వెంకటరావు, ఆర్వి రమణమూర్తి, ఏ రంగనాథ స్వామి, బొడ్డు రామారావు, పాలమూటి విజయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కెయిర్న్ ఆయిల్, గ్యాస్ గ్రీన్ స్టెప్స్‌తో భాగస్వామ్యం

విశాలాంధ్ర-అమలాపురం: కెయిర్న్ ఆయిల్ గ్యాస్ ("ది కంపెనీ") భారతదేశంలోని అతిపెద్ద ప్రైవేట్ చమురు గ్యాస్ అన్వేషణ, ఉత్పత్తి సంస్థ మరియు వేదాంత గ్రూప్ యొక్క యూనిట్, రాజస్థాన్, గుజరాత్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలతో మూడు వేర్వేరు అవగాహన ఒప్పందాలపై సంతకం చేసినట్లు ప్రకటించింది. 0.75 మిలియన్ చెట్లను సామూహికంగా నాటడం ద్వారా జీవవైవిధ్య పరిరక్షణ కోసం వారి జిల్లా పరిపాలనలతో పాటు. మాస్ ప్లాంటేషన్ ద్వారా సంగ్రహించబడిన కార్బన్ 4,500 భారతీయ గృహాలను విద్యుదీకరించడానికి అవసరమైన ఉద్గారాలకు సమానం. కెయిర్న్ 2030 నాటికి 2 మిలియన్ చెట్లలో 38 శాతం నాటడానికి కట్టుబడి ఉన్న ఈ మూడు అవగాహన ఒప్పందాలు ఉన్నాయి. యునైటెడ్ నేషన్స్ సస్టైనబిలిటీ డెవలప్‌మెంట్ గోల్స్‌పై అందించే కెయిర్న్ యొక్క %జూా+% రోడ్‌మ్యాప్‌లో భాగస్వామ్యాలు అనుసరిస్తున్నాయి. 2050 నాటికి నికర-సున్నా కార్బన్ ఉద్గారాలను సాధించడానికి అంతర్గత కార్బన్ ఆఫ్‌సెట్టింగ్ కోసం ఈ అవగాహన ఒప్పందాల ద్వారా సీక్వెస్టర్ చేయబడిన కార్బన్‌ను కెయిర్న్ ఉపయోగిస్తుంది. ఈ చొరవ కార్బన్ సింక్‌ల అభివృద్ధికి భారతదేశం యొక్క నేషనల్‌లీ డిటర్మిన్డ్ కాంట్రిబ్యూషన్స్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేవరకూ పోరు

విశాలాంధ్ర-కపిలేశ్వరపురం: అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం. భారత స్వాతంత్ర్య లక్ష్యానికి విరుద్ధంగా విద్యారంగంలో కేంద్ర ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చి వ్యవస్థను నాశనం చేస్తుందని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, పీడీఫ్ ఎమ్మెల్సీ షేక్ షాబ్జి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంగర గ్రామంలో జ్యోతీరావ్ పూలే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జిల్లా స్థాయి జయంతి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో పాల్గొనేందుకు మంగళవారం అంగర వచ్చారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి డీవీ రాఘవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ జ్యోతిబసులు, జిల్లా అసోసియేట్ సభ్యులు పి సురేంద్ర, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు జువ్వల శ్రీనివాస్, ఇల్లూరు సూరిబాబులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎన్ వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ షేక్ షాబ్జి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తన మతపరమైన అజెండాను అమలు చేస్తున్న నేపథ్యంలో భారత రాజ్యాంగ మౌళిక లక్ష్యమైన లౌకికతత్వం విస్మరించబడుతుందన్నారు. సామాజిక న్యాయం లక్ష్యంగా అంబేద్కర్ సామాజిక కోణంలో ఆలోచన చేసి రాజ్యాంగంలో పొందుపర్చిన లౌకికవాదం, రిజర్వేషన్లు అమలు తదితర లక్ష్యాలను తుంగలోకి తొక్కుతుందన్నారు. విద్యారంగంలో ప్రైవేటీకరణ పెరుగుతుండటం భవిష్యత్ తరాల వారికి విద్య అందని ద్రాక్షగా మారుతుందన్నారు. జీడీపీలో 2 శాతం శాస్త్ర సాంకేతిక రంగానికి ఖర్చు చేయమని తాము అడుగుతున్నప్పటికీ కేంద్రం కేవలం 0.2 శాతం మాత్రమే ఖర్చు చేస్తుందన్నారు. సాంకేతిక ప్రగతిని విస్మరిస్తూ మతపరమైన చర్యలతో మూఢ విశ్వాసాలను పెంచుతుందన్నారు. విద్యా, మేథావి రంగాలతో ఎలాంటి చర్చలు జరపకుండా సిలబస్‌లో మహనీయుల చరిత్రలను, చారిత్రక వీరగాధలను తొలగిస్తూ మత చాందస చాప్టర్లను పొందుపర్చడం భవిష్యత్ తరాలకు ప్రమాదమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2004 నుంచి అమలులో ఉన్న సీపీఎస్‌యూను రద్దు చేయడంపై పునరుద్ధరించే వరకూ పోరాడతామన్నారు. పాత పింఛను పథకం అమలు వల్ల ఉపాధ్యాయుల ఆర్థిక శక్తి ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని, ప్రైవేటు ప్రమాదం ఉండదన్నారు. సీపీఎస్‌యూ విధానంపై రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలన్నారు. రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ లేకపోవడంతో నిరుద్యోగులు నిరుత్సాహంతో ఉన్నారన్నారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. విద్యారంగం పరిరక్షణ కోసం యూటీఎఫ్ సంఘం పోరాటం, పీడీఎఫ్ ఎమ్మెల్సీల కృషి కారణంగా పలు విజయాలను సాధించగలిగామన్నారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలపై పోరు కొనసాగిస్తామని వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు.